GOVERNMENT OF MADRAS

కేరళ
శాండల్ సబ్బు
(అసలైన చందనపు తైలముతో చేయబడినది)

పరిశుభ్రంగా, తెల్లగా
చలువ చేయుటకు

కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్ కాలికట్.
డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు, వారి ఒక డివిజను.

Sistas- K S- 29

నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహ మున్నింకొక్క, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము....

20 రో॥ డబ్బీ రు. 3-4-0 పోస్టేజి 12 అ.
టి. ని. వి. శ్రీకంఠం సెన. "ఆయుర్వేదసమాజం"
చెరికాడి- నెల్లూరు జిల్లా.

స్పెలెర్

బోదజ్వరములను నివారించి బాధ్రులను పోగొట్టును. చాలమంది రోగులు దీనివాడి మంచి ఫలితములనుపొందిరి.

$1\frac{1}{2}$ నెలలకు సరిపడునందు రు. 3/-

కొలేటి ఆంజనేయులు & సన్,
మారుటేరు, ప. గో. జిల్లా.

# కర్రా చెప్పులు

ఒక బొమ్మ అనీ; ఇప్పుడు అన్నిటికీ అన్ని విధాల అధికారం సంప్రాప్తించడంతో రాజయ్య ఒక ప్రయోజకుడనీ—తనుమట్టుకు తాను భావించుకున్నాడు.

మ్రొక్కి రెండేళ్లు తప్పాక, రాజయ్యకి చేయవలసిన మహాత్కార్యాలు ఏమీ తోచలేదు. అంతేత తిరిగి "కోటపల్లో" పోయి వ్యవసాయాదులు మానుకుంటే సరి! అనుకుని బయల్దేరాడు.

రాజయ్య బస్తీనించి వచ్చేదాకా, ఇనప్పెట్టి తాళం చెవులు గంగన్న దగ్గరే ఉండేవి. ఊళ్ళో అప్పులు పెట్టవలసి వచ్చినా, పనులు చేయవలసి వచ్చినా అంతా గంగన్న చూసేవాడు. గంగన్నకి సంతకం పెట్టే చదువైనా రాలేదు. కాని, ఎవరితో ఏ పనులు సర్దించుకోవాలో తెలుసు. ఊళ్ళో కరణం గారిచేత ఇంటి లెఖ్ఖా డొక్కా అంతా అణా పైసలతో సహా రాయించేవాడు.

ఇక పొలంలో గిట్టుబాటు లేదానికి వీల్లేదు. రాత్రింబగళ్ళూ గానక లాగా పొలాలన్నీ తిరుగుతూండేవాడు. వచ్చినపంట కాలమానాన్ని బట్టి అమ్మేసి మంచి పల్లైన భూములు కొనేవాడు. ఇలాగ ఆ ఆస్తి అలా అలా పెరిగి ఎనభై ఎకరాలయింది. ఇంతగా ఇదవటానికి గంగన్న కారణం. ఆ సంగతి అందరికీ తెలుసు.

రాజయ్య ఇంటికి రావడం, ఇనప్పెట్టి తాళాలు పుచ్చుకోవడం అంతా సవ్యంగానే జరిగింది. ఇచ్చి పుచ్చుకోవడాలు గంగన్నమాట ద్వారా జరుగుతూన్నా, రాజయ్య అంగీకారం కూడా అవసరం అయింది. ఆ సంగతి గంగన్న గ్రహించాడు. రామమ్మకూడా రాజయ్య స్వయంగా చూసుకోవడమూ మంచిదేనని భావించింది. గంగన్న మీద నమ్మకం లేక కాదు: రాజయ్యకూడా వ్యక్తిత్వం పొందాడు కనక అలా ప్రతీవిషయం పట్టించుకోవడం అవసరమని రామమ్మ భావించింది.

ఏళ్లు గడుస్తున్నాయి.

గంగన్న శరీర పటుత్వం తగ్గిపోతోంది. కుటుంబంలో మార్పులు వచ్చాయి. మూలపాళ్లో రెండెకరాలు అమ్మేశాడు. "కోటపాడు" లోనే స్థిరపడి పోదామనుకున్నాడు. అమ్మగా వచ్చిన డబ్బు పెట్టి పొలం కొందామని ఆశపడ్డాడు. కొనతలచిన పొలం ఎంచుకున్నాడు. కూడా గంగరాజు చెట్టున్న పొలమే అది. చాల కాలంగా బేరం కుదిరింది.

డబ్బు రాజయ్యకి ఇచ్చాడు. గంగరాజు చెట్టున్న పొలం సంగతి చెప్పాడు కూడా. గంగన్న తాలూకు రొఖ్ఖం ఏడు వేలున్నాయి. ఇంకా రెండు వేలు కావలసి ఉంది. ఇన్నాళ్ళు నమ్మి ఉన్నందుకు రాజయ్య ఇవ్వకపోతాడా అని గంగన్న నమ్మకం! అసలు అందరనుకొన్నదేమంటే, ఇన్నాళ్లు ఆ సంసారాన్ని అంటిపెట్టుకున్నందుకు రామమ్మ ఏనాడో దేవరాలో గంగన్నకి రాసి ఇచ్చి ఉంచగలదని అనుకున్నారు. ఔను, నిజమే మరి; 80 ఎకరాలు ఎవరి రెక్కల కష్టం?

గంగన్న పొలం సంగతి చెబితే, రాజయ్య విని ఊరుకున్నాడు. ఆస్తి పెరిగింతర్వాత రాజయ్య స్వభావంలో వచ్చిన మార్పుని, సూక్ష్మంగా పరిశీలించింది. కాలం మారడం సహజమే కాని, మనసు మారడం చిత్రంగానే తోస్తుంది.

గంగన్న భార్య ఎన్నడూ నోరెత్తి దేనికీ అడిగే స్వభావం కాదు. కాని, పొలం అమ్మిన డబ్బు రాజయ్య చేతికి ఇచ్చినప్పుడూ, గంగరాజు చెట్టు పొలం బేరానికి వచ్చినప్పుడూ మొగణ్ణి కొత్తకొక్క అడిగింది:

"కాని ఊళ్ళో కలకాలం కాపరం చేస్తున్నాం. ఆ డబ్బేమిటో, ఆ పొలం ఏమిటో స్వంతంగా చూసుకోండి. బిడ్డగల మన పొలబడది. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది. బేరం స్థిరపడలా చేసుకుని కొత్త కాగితం ముక్క రాయించుకోకూడదా?"

గంగన్న నవ్వి:

"కాలం మారిందని మనుష్యులు మారుతుంటారటే పిచ్చిదానా! మన డబ్బుకీ, పొలానికీ ఏం భయం లేదులేవే!" అని అన్నాడు.

ఏడాది తిరిగింది.

రాజయ్యకి మనసులో ఏదో ఉంది. గంగన్నకీ మనసులో ఏదో ఉంది. అదేమిటో ఎవరికీ తెలీదు. వాళ్ళల్లో వాళ్ళకైనా తెలుసో అదేది అనుమానమే! అనుమానం ఒక జబ్బు. ఆ జబ్బు అంటుకున్నాక రాచపుండుగా మారుతుంది. ఆ అనుమానం ఏమిటో ఎవరూ వెళ్ళగక్కలేదు. నౌకర్లూ చాకర్లూ అందరూ గుసగుసలు పోతారు. అంతవరకే! రామమ్మ

రాజయ్య మాత్రం చూస్తున్నాడు.

"ఇన్నాళ్ళయినా, చేసినందుకు ఫలితం వచ్చి యుంది. ఎవరూ కుటుంబానందంలో పడి ఉండే పనిలేదు..."

గంగయ్య — "నీ మాటకోసం మా ఇంటి కొక్క మాట అడిగాడు. ఇక్కడే ఉన్నంతకాలం ఒకళ్ళ మాటకి ఆశ పడవక్కర్లేదు..." అని అన్నాడు.

రాజయ్య నవ్వాడు. ఆ నవ్వులో అంత సౌందర్యంగా నవ్వడం చాలా కష్టమైన విషయమే!

"ఇక్కడుండా నక్కడుండా ఎందుకు గంగన్నా! అంత సౌఖ్యం కలవాడివి నీవు రాజలింగమోలో అది తీసుకు నీతోవన పోరాదూ?" అని అన్నాడు.

గంగన్న ఇక అక్కడ నిలబడటం ఇష్టం లేక పోయింది.

"ఇక్కడ మాటకి ఆశపడే నీలాంటివాడి దగ్గర ఉంటున్నా పాపం తగుల్తుంది." అని విసురుగా లేచాడు గంగన్న.

రాజయ్య ముఖం కందిపోయింది.

గంగన్న "ఇదుగో రాజయ్యా, చెబుతున్నాను. రాజలింగం చదువున్నంతసేపు ఇంటికి పంపించు — ఇక నీ తోటాకు గడ్డి తేరకున్నా నాకక్కర్లేదు..." అని విసురుగా వెళ్ళాడు.

గంగన్న వెళ్ళి చెప్పాలు క్రింద మసాన్నాయి. పొన్నకర్ర బరువుగా వేలాడింది.

రాజయ్య పక్కకి తిరిగాడు. ఒక్కసారి కమరచ్చలు తీసి, "ఇక్కడ మాటకి ఆశపడేవాణ్ణని అన్నావు. కానీయి. నా సొమ్ము గడ్డిపరకతో కూడా ముట్టవన్నావ్ కానూ?" అన్నాడు రాజయ్య.

గంగన్న ముందు కదిలింది. చేతిలో ఉన్న కర్రని అరుగుమీదికి విసిరాడు.

"అదుగో, కర్ర! అదీ నీ సొమ్మే! నువ్వే తీసుకో!" అన్నాడు.

రాజయ్య మరోసారి కమరచ్చలు తీసి: "మరి చెప్పులో!..........?" అన్నాడు.

గంగన్న చెప్పుల్ని కూడా వొదిలే శాడు. చాలా బరువుగా పక్కకి తిరిగాడు. మాటా, పలుకూ లేదు.

ఇదీ జరిగిన కథ.

ఇదే మాటిమాటికీ జ్ఞాపకం వొస్తోంది. తలవొంచుకుని పోతున్నాడు జొంక తేపు. కాలిబాట తప్పి తోటచెట్లని గుద్దుకున్నాడు. తలబొప్పి కట్టింది. మళ్ళీ వొచ్చి పడ్డాడు. గంగరావి చెట్టున్న పొలం దగ్గరికి వచ్చాడు. చీకటి పడింది.

ఆ రాత్రి పొలాలు తిరుగుతూవున్న కొలకల పాట వినబడుతూవున్నా రైతులు మనస్తిమితమైన నిద్ర పోలేకపోతున్నారు. అని



"పాకీలో వంగా నాకి!"

ఎక్కడినో ఆ చీకట్లో వరదానికి మూడేళ్ళు వికి రైతులకు భయం వేసింది.

ఆ రాత్రి గంగన్న గంగరావి చెట్టు కొంబమ్మయ్య ఎదురు పొద్దు ప్రకటితం వంటి మొదటి వెలుగు. అతని మనస్సు ఎప్పుడో నశించిపోయింది. గానీ వృద్ధుడైపోయాడు. అతని పోయెను. ఆ పొలం బంగారమే! కాని, ఎక్కడికో, మిగతా వారి నో నష్టం పోయింది. మిగిలిందంతా ఆ పుట్ట లో ఉంది. ఇది తెలిసిపోయాడు. ఎవరో పెద్దమనుషులు ప్రయత్నించారు. అక్కడ కొన్నాళ్ళు ఉండి పోయారు. చివరకు.

తెల్లారి పొలంలో ఒక చెట్టుకింద మనిషి కనిపించాడు. కొంతసేపు అక్కడ నిల్చి చూస్తే ఉన్న గంగన్న పోలికలతో ఉన్నాడు అని చెప్పుకున్నారు.

రాజయ్య పంచాయతీ కోర్టు (ప్రెసిడెంట్ గా ఉన్నా కొన్నాళ్ళకు ఓ)......

# ప్రపంచంలోకెల్ల పెద్దగ్రంథం ఏది?

యూరోపు ఖండంలో కూడా పెద్ద పురాణ గ్రంథాలు రచించారు. కాని భారతదేశంలో రచింపబడిన పురాణములు కావ్యములు అన్నింటికంటె పెద్దవి. ఈ విషయం యూరోపియన్లకు తెలిసి యుండలేదు.

(1) మహాభారతము — 2,20,000 పంక్తులు కలది.

(2) రామాయణము — 48,000 పంక్తులు కలది.

(3) హోమరు గ్రీకు దేశంలో రచించిన "ఇలియడ్" 15,693 పంక్తులు కలది.

(4) వర్జిలు రచించిన "ఈనియడ్" (ఇటలీ దేశపు)- 9 868 పంక్తులు కలది.

దీనిబట్టి మనకు ప్రపంచంలోని పెద్ద పురాణ గ్రంథములలోకెల్ల మహాభారతమే మహోత్తమమైనది.